01ATP21_01ATP21.qxd 21-03-2026 PM 11:01 Page 1






# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 22 మార్చి 2026 పేజీలు : 04


# మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి





- రాజకీయాలకు అతీతంగా ప్రముఖుల నివాళులు
- శోకసంద్రంగా మారిన ఎర్రంపల్లి గ్రామం

మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నాయకులు, అభిమానులు

**కళ్యాణదుర్గం, మార్చి 21 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త, కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి (81) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. గత 60 రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన అనంతపురంలోని సవేరా ప్రైవేట్ ఆసుపత్రిలో తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హనుమంతరాయ చౌదరి మృతి వార్త తెలిసిన వెంటనే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతపురం ఆసుపత్రిలో ఉన్న భౌతికకాయాన్ని శనివారం ఉదయం కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామంలోని స్వగృహానికి తరలించారు. అక్కడ అభిమానులు, నాయకుల సందర్శనార్థం ఉంచగా ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిమంది ప్రజలు తరలివచ్చి నివాళులర్పించారు. గ్రామం మొత్తం శోకసంద్రంగా మారింది. అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, మంత్రి సవిత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. హనుమంతరాయ చౌదరి భార్య లక్ష్మీదేవి, కుమారులు మారుతి చౌదరి, ఉదయ్ భాస్కర్ చౌదరి తదితర కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోషల్ మీడియా ద్వారా సంతాపం ప్రకటించారు.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం:కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన మల్లక్క, ఈరన్నల కుమారుడు హనుమంతరాయ చౌదరి 1947 జూలై 23న జన్మించారు. 11వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన ప్రతిరోజూ కాలినడకన కళ్యాణదుర్గం వెళ్లి చదువుకున్నారు. 1970లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన 1981లో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1977లో జనతా పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన ఆయన, 1982లో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి అప్పటి నుంచి అదే పార్టీలో కొనసాగారు. 1987లో మండల పరిషత్ అధ్యక్షుడిగా, 1995లో మోరేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడిగా పనిచేశారు. 1998 సెప్టెంబర్ 28 నుంచి 2004 మార్చి 29 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2000 నుంచి 2009 వరకు ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో కళ్యాణదుర్గం నియోజకవర్గం జనరల్ కేటగిరీగా మారిన సందర్భంగా ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అనంతరం 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత టికెట్ దక్కకపోయినా పార్టీలోనే కొనసాగుతూ సేవలందించారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సంగతి మాజీ ముఖ్యమంత్రి జగన్ మర్చిపోయాడేమో

*- అమ్మ చెల్లెళ్ల సమస్యలను తీర్చలేక..టిడిపి అధినాయకులపై రుద్దడం తగునా*

*- మీడియా సమావేశంలో వైయస్ జగన్ పై ధ్వజమెత్తిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్*



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మార్చి 21 ప్రభాతవార్త**

తన సొంత ఇంటిలో జరుగుతున్న పరిణామాలపై తన తన రక్త సంబంధీకుల కు న్యాయం చేయలేక రచ్చ గెలవాలని చూడడం వైసిపి అధినేత జగన్ మూర్ఖత్వానికి నిదర్శనమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక కందికుంట నివాసంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ.. వైసిపి అధినేతకు ప్రజా కురుక్షేత్రంలో శృంగభంగాము ఎదురైన ఇంకా బుద్ధి రాలేదని కందికుంట ఎద్దేవా చేశారు. ముఖ్యంగా వైఎస్ నుంచి సంక్రమించిన ఆస్తిలో వారికి సరైన వాటాలు ఇవ్వకుండా వారిని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించిన ఘనత జగన్‌కే చెల్లిందన్నారు. ఇంటి తగువులు తీర్చలేక, అమ్మ చెల్లెలకు సమాధానం చెప్పలేక తమ అధినేత చంద్రబాబు, నారా లోకేష్‌లపై బురద జల్లడం ఎంతవరకు సబబో రాష్ట్ర ప్రజలు ఒకసారి ఆలోచించాలని కందికుంట పిలుపునిచ్చారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.43 వేల కోట్లు అక్రమార్జన చేశాడని సీబీఐ న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేసిందన్నారు. తన పాలనలో ఒక్క మద్యం కుంభకోణంలోనే రూ.3,500 కోట్ల అక్రమార్జన చేసినట్టు సిట్ నిర్ధారించిందనీ కందికుంట తెలిపారు విషపూరిత మద్యం వల్ల 30 వేల మంది మహిళల మాంగళ్యాలు మంటగలిగిన నేరం జగన్‌కే దక్కిందన్నారు. తన పాలనలో భూములు, ఇసుక మద్యం, గనులు గంజా, డ్రగ్స్ మాఫీయా ద్వారా వేల కోట్లు అప్పనంగా ఎవరు దోచారో రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన ఆలోచన ధోరణి ఉందన్నారు. అతి తక్కువ కాలంలో లక్షల కోట్ల ఆస్తులకు జగన్ అధిపతి ఎలా అయ్యారు..? న్యాయంగా సంపాదించడం తప్పు కాదు. కానీ ఆర్థిక ఉగ్రవాది, టెర్రరిస్ట్ కన్నా ప్రమాదం అని న్యాయ కోవిదులు ఘంటాపరంగా చెబుతున్నారన్నారు. ధనార్జన తప్పు కాదు కానీ ధన పిశాచం సమాజాన్నే అల్లకల్లోలం చేసిందన్న సంగతి జగన్ తెలుసుకుంటే మంచిది అన్నారు. జగన్ రాక్షస పాలనలో రాష్ట్రం నేరాలకు ఘోరాలకు నిలయంగా మారింది అన్నారు.

తల్లి చెప్పింది తప్పు చెల్లెళ్ల చెబుతున్నది తప్పు. ఇక అసలు వాస్తవం ఏంటో జగన్ చెప్పాలని కందికుంట డిమాండ్ చేశారు సీబీఐ ఛార్జ్ షీట్ తప్పంట. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ కూడా తప్పంట. తన నేరాలు, ఘోరాలకు 11 సీట్లకే పరిమితం చేసిన ప్రజలది కూడా తప్పంట. జగన్, అవినాష్ చెప్పేదే నిజం అని ప్రజలు నమ్మాలంట. ప్రజల విజ్ఞత పట్ల జగన్కు ఎంత చులకన భావన ఉందో ఈ ధోరణి రుజువు చేస్తోందనీ కందికుంట ఆగ్రహం వ్యక్తం చేశారు ఊరంత ఒకదారి అయితే ఉలిపికట్టది మరోకదారి అన్న చందంగా జగన్ సైకో ముఠా తీరులో ఏం మాత్రం మార్పు లేదన్నారు. హత్యారాజకీయాలకు వ్యతిరేకంగా, శాంతియుత పులివెందుల కోసం, ఒంటరిగా ధైర్యంగా న్యాయపోరాటం చేస్తున్న డాక్టర్ సునీతకు మహిళా లోకం, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు అండగా నిలవాలనీ కందికుంట పిలుపునిచ్చారు నేరస్థుల్ని చట్టం ముందు నిలబెట్టాలి. రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులను కాపాడుకుంటే భావితరాల భవిష్యత్తు మూడు పూవులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందని కందికుంట హితవు పలికారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సుభిక్షంగా, సురక్షితంగా పురోగమన దిశగా ముందుకు పోతున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు.

## పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ పనుల్ని వేగవంతం చేయండి

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం- కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

**- ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులపై ఎమ్మెల్యే సునీత ఫోకస్**



పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, మార్చి 21 ప్రభాతవార్త**

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు సాగునీరందించే పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. నియోజకవర్గంలో పలు చోట్ల జరుగుతున్న పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. కనగానపల్లి మండలం శివపురం పంచాయతీ, రామగిరి మండలం పేరూరు పంచాయతీల పరిధిలో పనులను ఆమె చూశారు. పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా.. ఎప్పటిపూర్తి చేస్తారు వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలన్నారు. రైతులు కూడా సహకరించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని ఆమె సూచించారు. మరోవైపు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులపై కూడా ఆమె ఫోకస్ పెట్టారు. పేరూరు భానుకోట ప్రధాన రహదారి నుంచి శివపురం కొట్టాల గ్రామంలోకి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా.. వాటిని ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. రూ.90 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డును స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ఉండాలని సూచించారు. మండల పరిధిలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని ఆమె కాంట్రాక్టర్లను ఆదేశించారు.



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న పరిటాల సునీత

# భక్తిశ్రద్ధలతో ఈద్‌ఉల్ ఫితర్

- ❖ ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు
- ❖ అనంతలో వెల్లి విరిసిన భక్తి భావం
- ❖ ప్రార్థనల్లో ఎంపీ, ఎమ్మెల్యే, మైనారిటీ నేతలు
- ❖ పరస్పర ఆలింగనం, ఈద్ ముబారక్



ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు



ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే మైనార్టీ నేతలు



మత సామరస్యానికి ఐక్యతగా నగర ప్రముఖులు

**అనంతపురం క్రైమ్, మార్చి 21 ప్రభాతవార్త**

ప్రతి ఏటా నిర్వహించే పవిత్ర మాసం రమజాన్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు సుఖ సంతోషాలు, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పవిత్ర మాసం రంజాన్ నెల ఫిబ్రవరి 19న నెలవంక దర్శనంతో రంజాన్ నెల ప్రారంభమైంది. అప్పటినుండి ముస్లిం సోదర సోదరీమణులు, చిన్నారులు వృద్ధులు ఇలా వయసు బేధం లేకుండా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనం ఇవ్వడంతో ఉపవాస దీక్షలు ముగించారు. ఈ నెలరోజుల పాటు సాగిన రంజాన్ మాసంలో కఠిన ఉపవాసాలతోపాటు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఐదు పూటలా నమాజు, పవిత్ర గ్రంథమైన ఖురాన్ పఠనం, దైవదూత మహమ్మద్ ప్రవక్త దిశా నిర్దేశాలు, పేదలకు దానధర్మాలు, తదితర పుణ్య కార్యాలు చేయడం ఆచరించారు. అనంతపురం నగరంలోని ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల్లో ముఖ్య అతిథులుగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ తోపాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరయ్యారు. మత పెద్దలు, మైనార్టీ నేతలు షకీల్ షఫీ, నదీం అహమ్మద్, గౌస్ మహమ్మద్ తదితరులతో కలిసి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు.

**అల్లాహ్ దయ ప్రతి ముస్లిం కుటుంబంపై ఉండాలి : ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష**

అల్లాహ్ దయతో ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా ఉండాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ సందర్భంగా అశోక్ నగర్ లోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 2024లో చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. ముస్లిం, మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న 90 కోట్ల రూపాయల మేర ఇమామ్, మోజన్లకు వేతనాలను చెల్లించారన్నారు. ఇప్పుడు తాజాగా మరో 45 కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు. మసీదుల్లో మౌళిక వసతులు కూడా కల్పించినట్లు తెలిపారు. ముస్లింల పక్షపాతిగా మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. అమరావతితో పాటు కడపలో కూడా హజ్ హౌస్ ల నిర్మాణాలను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. దుల్హన్ పథకాన్ని హజ్ యాత్రకు ఆర్థిక సాయం వంటి వాటితో పాటు బడ్జెట్లో 6090 కోట్ల రూపాయలు ముస్లిం మైనార్టీలకు కేటాయించారన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా చదివించే విధంగా రూ.15వేలు ఆర్థిక సాయం చేస్తున్నారు. తీఈ పథకం వల్ల ముస్లిం మైనార్టీ కుటుంబాల్లో అందరు పిల్లలు చదువుకుంటున్నారన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.



ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు

**ముస్లింలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం : ఎంపీ అంబికా**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడుకుంటూ.. త్యాగాన్ని పంచుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. అందరూ బాగుండాలని వేలాది ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మతసామరస్యాన్ని చాటే విధంగా అనంతపురం నగరంలో రంజాన్ పండుగ జరిగిందన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. 6వేల కోట్లకు పైగా బడ్జెట్లో కేటాయించిందన్నారు. ఇక్కడ అనంతపురంలో కూడా జామియా మసీద్ లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీ తెలిపారు.

# కోర్టు ధిక్కారమైనా..ఊడ్చేస్తాం..!



హైకోర్టులో వ్యాజ్యమున్నా ఊడ్చేసిన వైనం

- కోర్టులంటే లెక్కలేదు..బాధితులకు దిక్కులేదు.
- అక్రమార్కులు ఆగరు..అధికారులు ఆపరు.
- నిందితులపై చర్యలకు బాధితుల అష్టకష్టాలు

**యాడికి(తాడిపత్రి),మార్చి 21, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఓ వైపు భూదందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం అక్రమార్కుల తప్పులు దాస్తూ.. వారికే కొమ్ము కాస్తున్నారు. వ్యవస్థలో సంబంధిత అధికారులను లెక్కచేయక, చట్టాన్ని గౌరవించక, కోర్టులను కూడా ధిక్కరిస్తుంటే ఇక తమకు దిక్కెవరని బాధితులు వాపోతున్న వైనం అవస్థలకు గురవుతున్న వ్యవస్థ తీరుకు అద్దం పడుతోంది. కళ్లెదుటే అక్రమాలు చోటు చేసుకుంటున్నా సంబంధిత శాఖల అధికారులు ఒకరి మీద ఒకరు నెపం నెడుతూ కాలం వెళ్లదీస్తూ బాధితులను మరింత కుంగదీస్తున్నారు. కోర్టు ధిక్కారమైనా సరే ఊడ్చేస్తాం..మాకెవరు అడ్డు అన్నట్లు వ్యవహరిస్తున్న నిందితుల తీరు సామాన్యులను భయాం దోళనలకు గురి చేస్తోంది. సహజ న్యాయసూత్రాలను వెక్కిరిస్తూ, వారికి సంబంధం లేని ఆస్తులలోకి అక్రమంగా ప్రవేశించి ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నా నిందితులపై అధికారులు చర్యలు తీసుకోవడానికి బాధితులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. కాపాడాల్సినవారే కట్టుతప్పుతున్నారనేలా అధికారుల తీరు ఉంటోందని బాధితులతో పాటు పలువురు మండల వ్యాప్త ప్రజలు పేర్కొంటున్నారు. క్రమంగా ఈ అక్రమార్కుల చర్యలకు బలైన వర్గాలన్నీ ఏకతాటిపైకి వస్తుండటం ఆందోళన కలిగించే పరిణామమని స్థానికులు చర్చించుకుంటున్నారు.



కోర్టులో వివాదమున్నా ఊడ్చేసిన సత్రం స్థలం

**యాడికి** మండలంలో రాయలచెరువు వాణిజ్యపరంగా, జాతీయ రహదారికి, రైలు మార్గానికి అనుకూలంగా ఉండటంతో ఇక్కడి స్థలాల విలువ ఆకాశాన్నంటుతోంది. అందులో భాగంగా ఇక్కడ కోర్టు వివాదాలున్న స్థలాలు కూడా అక్కడక్కడ ఉన్నాయి. ఇలాంటి వివాదాస్పద స్థలాల విషయంలో కొందరు అక్రమార్కులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని కోర్టులకంటే తామే వేగంగా తీర్పులు చేప్పేస్తామనేలా దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలాల విషయం ఏళ్ల తరబడి కోర్టుల్లో నానుతున్నా ఎంతో కాలంగా వేచిచూస్తున్న సంబంధీకులను మనం తరచూ చూస్తుంటాం..వారి గురించి వింటూ ఉంటాం. కానీ ఇక్కడ అధికారం చేతుల్లో ఉంటే చాలు చట్టం, న్యాయం తామే అమలు చేస్తామనేలా అక్రమాలకు తెరలేపారు. సర్వే నంబరు 258-ఎ,బి లలోని కోర్టు వివాదాస్పద స్థలంలో సాగవుతున్న పంటను ఏకపక్షంగా, అర్ధరాత్రి దుండగుల మాదిరి 2024లో ధ్వంసం చేశారు. ప్రభుత్వానికి, ఓ ప్రయివేటు వ్యక్తికి మధ్య వివాదం నడుస్తున్న రూ. 8 కోట్లకు పైగా విలువైన ఈ స్థలంలో సాగవుతున్న రూ. 50 లక్షల పంటను రాత్రికి రాత్రే ఊడ్చేశారు. బాధితులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి అక్రమార్కులు చేసిన అన్యాయంపై ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసేంత వరకు పోరాడారు. ఊడ్చేసిన వైనం నేరమని తెలిసేలా కేసు నమోదైనప్పటికీ తిరిగి అదే స్థలంలో అదే నిందితులు వేరేచోట నుంచి వ్యర్థాలు, శిథిలాలను కుప్పలు తెప్పలుగా పడేసి తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండటం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదే రాయలచెరువులో నగరూరు రోడ్డులో రూ. కోటికి పైగా విలువైన, అన్నదమ్ముల భాగ పరిష్కారంలో భాగంగా కోర్టులో వివాదం నడుస్తున్న సత్రాన్ని కూడా ఆ అక్రమార్కులే గత నెల 23న ఊడ్చేశారు. ఇదేమని నిలదీయలేని అశక్తులైన బ్రాహ్మణులు అధికారులందరి చుట్టూ తిరిగినా నిందితులపై నేటికీ కనీస చర్యలు లేవు. ఇలాంటి కోర్టు వివాదాస్పద స్థలాల్లో కోర్టుకైనా అధికారం ఉండాలి..లేదా సంబంధీకులకైనా ఉండాలి. కానీ మధ్యలో వీరి పెత్తనమేంటి అని ప్రశ్నించే అధికారులు గాని, చట్టాలు గాని, నాయకులు గాని కనుచూపుమేరలో లేకపోవడం విడ్డూరం. కొందరు

మిగతా 4లో...

## రైతులకు పంట నష్ట పరిహారం అందేలా కృషి చేస్తా :ఎమ్మెల్యే బండారు శ్రావణి

**పంట నష్టాన్ని ముఖ్యమంత్రి దగ్గర వరకు తీసుకెళ్తా .. గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే**

**నార్పల, మార్చి 20 ప్రభాతవార్త**

నార్పల మండలంలో 18వ తేదీ రాత్రి కురిసిన అకాల వర్షానికి అరటి, మొక్కజొన్న , వరి పంటలు దెబ్బతినడంతో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శుక్రవారం పంటలను అధికారులతో కలిసి పర్యటించి పంటనష్టం అంచనాలు వేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు పంట నష్టం అంచనాను జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపుతామన్నారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు పంటను పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం వల్ల మార్కెటింగ్ సమస్య ఏర్పడిందన్నారు. రైతును ఆదుకొనుటకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ తో పాటు సంవత్సరానికి రూ.25,000 వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. హార్టికల్చర్ లో ఉచిత పథకాలను రైతులకు పంపిణీ చేస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో కూటమి ప్రభుత్వం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు.నూతన పద్ధతులు పాటించి రైతులకు ప్రకృతి వైపరీత్యాలపై పూర్తి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులలు నూతన పోకడలతో ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయుటకు రైతుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ప్రస్తుతం దెబ్బతిన్న పంటలకు కూటమి ప్రభుత్వం అరటికి హెక్టర్ కు 35000, వరికి 25 వేల రూపాయలు, మొక్కజొన్నకు 15వేల రూపాయలుచొప్పున పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పంట 33శాతం దెబ్బతింటే ఆ రైతుకు కూడా బీమా వచ్చేలా చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంట పెట్టకపోయినా పంట పెట్టినట్లు ఈక్రాప్ చేయించి అత్యధిక శాతం నష్టపరిహారం జాబితా పెంచారని దీంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. ప్రస్తుతం రైతులు గమనించాల్సింది ఏమంటే రైతు ఏ పంట వేస్తే

మిగతా 2లో...

## శివాజీ విగ్రహానికి రూ. 50,200 విరాళం


విరాళం ఇస్తున్న ప్రభాకర్

హిందూపురం టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కాంట్రాక్టర్ వైసీ ప్రభాకర్ రూ. 50,200 విరాళంగా అందజేశారు. శనివారం విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రాణేష్, ప్రణయ్, నరేంద్ర, ఆర్టీసీ జగదీష్, శంకరప్ప, స్టూడియో బాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముదిరెడ్డిపల్లికి చెందిన గుడ్డంపల్లి శంకరప్ప కూడా 25 వేల రూపాయలు విరాళంగా అందించారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

**నిందితుడి వద్ద నుంచి గొడ్డలి, ద్విచక్ర వాహనం స్వాధీనం వేసుకున్న పోలీసులు**

**మీడియాకు కేసు వివరాలను వెల్లడించిన ఎస్సై లోకేష్**

**నేరాలుకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తాం ,ఎస్సై లోకేష్ వెల్లడి**

కంబదూరు, మార్చి 21, ప్రభాతవార్త


నిందితుడి అరెస్టును మీడియాకు చూపుతున్న పోలీసులు

మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కంబదూరు పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి గొడ్డలి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, కంబదూరు మండలం తిప్పేపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై రాళ్లపల్లికి చేరుకున్నాడు. అక్కడ ఇంట్లో నిద్రిస్తున్న తన భార్య జయమ్మ అక్క అయిన గంగమ్మపై గొడ్డలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దాడిలో గంగమ్మ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న ఎస్ఐ లోకేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో భాగంగా చిరంజీవి, జయమ్మ దంపతుల మధ్య తరచూ కుటుంబ కలహాలు జరిగేవని వెల్లడైంది. గొడవల కారణంగా జయమ్మ తరచూ తన అక్క గంగమ్మ వద్దకు వెళ్లేది. ఇటీవల జరిగిన వివాదం తర్వాత భార్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో, ఆమె తన అక్క వద్ద ఉండొచ్చనే అనుమానంతో చిరంజీవి ఈ దాడికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. గాయపడిన గంగమ్మను కుటుంబ సభ్యులు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హత్యాయత్నం కేసులో పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు నూతిమడుగు క్రాస్ సమీపంలో సంచరిస్తున్న సమయంలో అతన్ని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కంబదూరు మండలంలో నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని ఎస్సై లోకేష్ హెచ్చరించారు.

## బ్యాంక్ లావాదేవి లపై విద్యార్థినులకు అవగాహన



బ్యాంకు లావాదేవీల పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రసం మార్చి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలయందు సియఫ్‌యల్ కౌన్సిలర్‌లు వన్నూరుస్వామి. నారాయణ. కామయ్యల ఆధ్వర్యంలో బ్యాంక్‌ల లావదేవిలపై అవగాహనేషనల్ కాన్సిలింగ్ ఫర్ ఫైనాన్స్ షియల్ ఏద్యుకేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా వారు ప్రసంగిస్తు బ్యాంక్ లందు పొదుపు ఎలా చేసుకోవాలి. రుణాలు తీసుకొని తిరిగి ఎలాచెల్లించాలి. ఒక వేల బ్యాంక్ మీయొక్క లావాదెవిలపై సమస్యలు వచ్చినపుడు బ్యాంక్ అధికారులు స్పందించక పోతే ఎవరిని ఎలా సంప్రదించాలి సైబర్ క్రైం అంటే ఏమిటి వాటిని ఏవిదంగా ఎదుర్కోవాలి మొదలగు సమస్యలు పై విద్యార్థులకు విశ దంగా తెలియ చేసారు ఈ కార్యక్రమం లో వన్నూర్ స్వామి. నారాయ న ఖామయ్య. యస్ ఓ మహాలక్ష్మి. అనిమే టర్ రామాంజనేయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్ట పరిహారం అందేలా కృషి చేస్తా

**–ఎమ్మెల్యే బండారు శ్రావణి**

**మొదటిపేజీ తరువాయి...** ఆ పంట మాత్రమే ఈ క్రాప్ చేయించాలని దీంతో ఖచ్చితమైన జాబితా ఉంటుందన్నారు. నార్పల మండలంలో బండ్లపల్లి, గంగనపల్లి, గొల్లపల్లి ఇతర గ్రామాల్లో అరటి, వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయన్నారు. అధికారులు హార్టికల్చర్ అగ్రికల్చర్ రెవెన్యూ శాఖ ఎన్జీరంగా విశ్వవిద్యాలయ సైంటిస్టులు టీమ్ గా ఏర్పడి పంట నష్టం అంచనాలు వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కాకుండా కూటమి ప్రభుత్వంలో మార్చి వరకు హెచ్ ఎల్ సి నీరు వచ్చేలా చర్యలు తీసుకుందామన్నారు. అనంతరం బి. పప్పూరు గురుకుల పాఠశాల లో డొక్కాసీతమ్మ భోజన పథకాన్ని పరిశీలించారు. వంటశాల గది పరిశుభ్రంగా లేకపోవడంతో సిబ్బందిపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. నిర్లక్ష్యం గా వ్యవహరించిన సిబ్బంది పై షోకాజ్ నోటీస్ ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరస నాయుడు, మండల టిడిపి నాయకులు ఆకుల విజయకుమార్ బాబు, రేకలకుంట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ శంకర్ , ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నటరాజన్, వ్యవసాయ అధికారి చిన్న వీరస్వామి, ఉద్యానవనాధికారి నెట్టికంటయ్య, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి,ఎంపీడీవో మమతా దేవి, సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రంగనాథస్వామి కళ్యాణోత్సవం

తాడిపత్రిఅర్బన్, మార్చి 21 ప్రభాతవార్త


శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రి మండలం ఆలూరుకోన శ్రీరంగనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కల్యాణోత్సవం శనివారం కన్నులపండువగా జరిగింది. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి సా ్వమివారికి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

## తోలుబొమ్మల కళాకారిణిని సన్మానించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది అవార్డు అందుకున్న శివమ్మ - వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వక భేటి**

రామగిరి, మార్చి 21 ప్రభాతవార్త


తోలుబొమ్మల కళాకారిణి శివమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ధర్మవరం మండలం నిమ్మలకుంటకు చెందిన తోలుబొమ్మల కళాకారిణి శివమ్మను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా సన్మానించారు. ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శివమ్మకు కళారత్న (హంస) అవార్డు - 2026 అందుకున్నారు. 50వేల నగదు, మొమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఈ నేపథ్యంలో ఆమె శనివారం తన కుటుంబ సభ్యులతో పాటు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆమెను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. నేటి ఆధునికయుగంలో తోలుబొమ్మల కళ అంతరిపోతున్న తరుణంలో నిమ్మలకుంట వాసులు ఆ కళకు జీవం పోస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనకు కూడా తోలుబొమ్మలాట అంటే చాలా ఇష్టమని సునీత అన్నారు. ఈ కళను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మరోవైపు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటి పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిశీలించాలన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆదేశించారు.

## విద్యార్థులకు క్రికెట్ మ్యాట్ బహూకరణ

బుక్కపట్నం, మార్చి 21, ప్రభాతవార్త


విద్యార్థులకు క్రికెట్ మ్యాట్ ను బహుకరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులకు జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త అయిన పత్తి చంద్రశేఖర్ క్రికెట్ మ్యాట్ ను తన సొంత ఖర్చులతో బహుకరించారు. గతంలో విద్యార్థులు క్రికెట్ మ్యాట్ లేకుండానే ప్రాక్టీస్ చేస్తుండడాన్ని గమనించినాయన తనవంతుగా ఈ మ్యాక్ ను అందించినట్లు తెలియజేశారు. శనివారం పవిత్ర రంజాన్‌పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు విచ్చేసిన ఆయన విద్యార్థులను పిలిపించుకొని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం క్రికెట్ మ్యాట్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కులమతాలకు అతీతంగా సోదర భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జనసేన యువ నాయకుడు తోట అనిల్ కుమార్, సంజీవ రాయుడు, రాయల్ రమణ, టైలర్ శివ, శ్రీనివాసులు, క్రాంతి, గందోడి బాబు, రామాంజనేయులు, సోము జనార్ధన్ , నాగేంద్ర, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్‌కు ఘన సన్మానం


లేపాక్షి ఆలయ అర్చకున్ని సన్మానిస్తున్న వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ సభ్యులు

లేపాక్షి, మార్చి 21 ప్రభాతవార్త

శ్రీపరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా జిల్లా స్థాయి అవార్డు అందుకున్న లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్‌ను శనివారం స్థానిక వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ శ్రీనివాస్‌కుమార్ సేవలకు జిల్లా స్థాయి గుర్తింపు రావడం లేపాక్షికి గర్వకారణమని కొనియాడారు. ఆయన ఆధ్యాత్మిక సేవలు మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు రాంప్రసాద్, అంజనరెడ్డి, రామచంద్రరావు, రవీంద్రనాథ్, వీరన్న, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

**- వ్యక్తికి తీవ్రగాయాలు**

**- అతివేగమే ప్రమాదానికి కారణం**

లేపాక్షి, మార్చి 21 ప్రభాతవార్త


గాయపడిన మహబూబ్‌బాషా

లేపాక్షి మండల పరిధిలోని చోళసముద్రం పంగల్ రోడ్డులో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ నరేంద్ర తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాగేపల్లికి చెందిన మహబూబ్‌బాషా ద్విచక్రవాహనంలో తన భార్యతో కలిసి హిందూపురం వెళుతున్నారు. నగిరిగేర నుండి నరసింహామూర్తి అనే యువకుడు కారును అతివేగంగా నడుపుతూ హిందూపురం వైపు వస్తున్నాడు. మహబూబ్‌బాషా పంగల్ రోడ్డులో తన వాహనాన్ని కొద్దిగా నిదానంగా నడపడంతో వేగంగా వెనక నుండి వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో మహబూబ్‌బాషాకు గాయాలయ్యాయి. అతని భార్య మరో చిన్నారి ఎలాంటి గాయాలు లేకుండా ప్రమాదం నుండి బయటపడ్డారు. చుట్టుప్రక్కల వారు ప్రమాదస్థలానికి చేరుకొని 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే 108 అంబులెన్స్ వాహనం ద్వారా గాయపడిన వ్యక్తిని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పీఏసీ మెంబర్ ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వర్ రెడ్డి

బెలుగుప్ప, మార్చి 21 ప్రభాతవార్త


రంజాన్ వేడుకల్లో పాల్గొన్న వై.విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప మండలం గంగవరం గ్రామంలో ముస్లింలు ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఉరవకొండ సమన్వయకర్త పిఏసి మెంబర్, వై.విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వైఎస్ఆర్‌సిపి నేతలు

బెలుగుప్ప, మార్చి 21 ప్రభాతవార్త


దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు



బెలుగుప్ప మండలలోని పలు గ్రామాల్లో మొక్కజన్న, అరటి తదితర పంటలు దెబ్బతిన్న విషయం విధితమే. ఈ సందర్భంగా వైసిపి నాయకులు శనివారం ఆ గ్రామాలను సందర్శించి, దెబ్బతిన్న పంటలను సైతం పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు..అంకంపల్లిలో రైతులు గోవర్దన్‌రెడ్డి, ప్రసాద్, దుద్దేకుంట శంకరయ్య, గంగవరంలో ఎంపిటిసి ప్రసాద్ గ్రామ పొలాలలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలను ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలకు బెలుగుప్ప మండలలోని పలు గ్రామాలలో మొక్కజొన్న, అరటి రైతులకు అపార నష్టం వాటిల్లింది విషయం తెలుసుకున్న ఉరవకొండ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కలిసి అంకంపల్లి దుద్దేకుంట గంగవరం అరటి, మొక్కజొన్న పంటలను పరిశీలించి ఆయా రైతులను పరామర్శించి ఎంత నష్టం వాటిల్లింది అన విషయాన్ని ఆయా గ్రామాల ప్రజలతో కలిసి వివరంగా తెలుసుకున్నారు. గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో పంట నష్టపోతే దాదాపు 7,500 కోట్లు ఇన్సూరెన్స్ రైతులకు కేటాయించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది. ఇంత నష్టం జరుగుతున్న ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు ఈ కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇంతవరకు బెలుగుప్ప మండలంతో పాటు ఉరవకొండ నియోజకవర్గంలో ఎంత అయితే నష్టం వాటిలిందో ప్రభుత్వం సర్వే చేసి ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేసి తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని మీడియా ముఖంగా ఆయన తెలియజేశారు. వీరితోపాటు మండల కన్వీనర్ మచ్చన్న, ఈరన్న, రాకెట్ల అశోక్, సర్పంచు రుద్రానంద, ఎంపిటిసి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ చైర్మన్ పాటిల్‌శ్రీనివాసులు, రామాంజినేయులు, జలీల్‌బాషా, రవికుమార్, మాజీ సర్పంచు ఎరిస్వామి, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ గోడౌన్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

చెన్నేకొత్తపల్లి, మార్చి 21 ప్రభాతవార్త


తనిఖీ చేస్తున్న కలెక్టర్ మౌర్య భరద్వాజ్

మండల మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి బాబా భారత్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్‌ను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా



గ్యాస్ సిలిండర్ల నిల్వలు, తూకం, అలాగే భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. వినియోగదారులకు గ్యాస్ పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకూడదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి, బుకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వంశీకృష్ణ, చెన్నేకొత్తపల్లి తాసిల్దార్ సురేష్ కుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కనేకల్ పట్టణంలో రంజాన్ ఈద్ వేడుకలు ఘనంగా

కనేకల్ మార్చ్ 21 ప్రభాతవార్త :



పట్టణంలో రంజాన్ ఈద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం రామ్‌నగర్‌లోని కబరస్తాన్ ప్రాంగణంలో ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు శాంతి, సౌభ్రాతృత్వం, సహనం వంటి విలువలను పాటించాలని సందేశం ఇచ్చారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని, సమాజంలో ఐక్యత పెరగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు, యువత కొత్త దుస్తుల్లో సందడి చేస్తూ పండు గవాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర మతాలకు చెందిన వ్యక్తులు కూడా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి సామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి బంధుమిత్రులతో పంచుకున్నారు. ఈద్ పండుగ సందర్భంగా కనేకల్ పట్టణం మొత్తం పండుగ శోభతో కళకళలాడింది.

## తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలి

**- రేణుమాకులపల్లి గ్రామానికి చెందిన టీడీపీ మద్దతుదారులు**


విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీ సానుభూతిపరు, టీడీపీ నాయకులు

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త

ఆడవాళ్లు, కళ్లు కనబడనివారని కూడా చూడకుండా కర్రలు, కట్టెలతో ఇళ్లల్లోకి దూరి కొట్టి వస్తువులను ధ్వంసం చేసి తాళిబొట్లు సైతం తెంపుకెళ్లిన వైసీపీకు చెందిన సర్పంచ్, అతని అనుచరులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతిపరులైన బాధితులు కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతిపరులైన వనిత, ఎర్రమ్మ, రామలక్ష్మి, శ్రీలత, వన్నూరమ్మ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన చిన్నపాటి గొడువను అడ్డుపెట్టుకొని ఇళ్లపై దాడిచేసి ఆడవాళ్లని చూడకుండా దాడిచేసి కొట్టడంతోపాటు రెండు ద్విచక్రవాహనాలు, కారును సైతం ధ్వంసం చేశారన్నారు. మాకు ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని కోరారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ దౌర్జన్యం చేస్తున్న సర్పంచ్, అతని అనుచరులపై పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, నాయకులు యర్రగుంట్ల వెంకటేష్, ఓబులేసు, యేళ్ల తిమ్మప్ప, నెట్టం బోసు, చాబాల ఎర్రిస్వామి, సుధాకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరులో ఘనంగా అక్కమ్మ గార్ల జాతర

కంబదూరు, మార్చి 21 , ప్రభాత వార్త


ప్రత్యేక అలంకరణలో అక్కమ్మవార్లు

కంబదూరు మండల కేంద్రంలో శనివారం అక్కమ్మ గార్ల జాతర ఘనంగా జరిగింది. చెరువు కట్ట సమీపంలోని అక్కమ్మ గార్ల ఆలయంలో ఉగాది పండుగ తర్వాత జరుపుకొనే ఈ జాతరను వడ్డే వెంకటప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. మొదట ఆ కుటుంబ సభ్యులు కలుశాలతో వెళ్లి ఆలయంలో పూజలు చేస్తారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లను దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

డి.హిరేహాళ్ మార్చి 21 ప్రభాతవార్త


ఓబులాపురంలో ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు

రంజాన్ ను పురస్కరించుకొని నెల రోజుల పాటు భక్తశ్రద్ధలతో ముస్లిం సోదరులు పాటించిన ఉపవాస దీక్షలు ముగించి ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి 150 ఏ పక్కన ఉ న్నఈద్గాలో ముస్లిం సోదరులు వెళ్లి ఈదుల్ ఫిత్ నమాజ్ అత్యంత భక్తి, శ్రద్ధలతో ఉత్సాహభరి వాతావరణంలో జరుపుకున్నారు. వేకువజామ నుంచే ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో నమాజ్ కోసం ఈద్గాకు తరలివచ్చి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించారు. మండల పరిధిలోని ఓబులాపురం, పులకుర్తి, సోమలాపురం, బాదనహాళ్ తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు తమకు అనువైన స్థలాల్లో రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఈద్ నమాజ్ చదివించి అనంతరం రంజాన్ పండుగ యొక్క ఉద్దేశం, ప్రాముఖ్యతను ప్రవక్తలు వివరించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం, హిందు సోదరులు రంజాన్, ఉగాది శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదర భావాన్ని చాటుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద నమాజ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

పుట్టపర్తి, మార్చి 21, ప్రభాతవార్త


నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనవడు, రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో పుట్టపర్తిలోనీ వృద్ధ ఆశ్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డిల ఆదేశాల మేరకు నారా దేవాన్ష్ పుట్టినరోజు కేక్ కట్ చేసి, వృద్ధులకు పళ్ళు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి, భగవాన్సత్యసాయి బాబా ఆశీసులతో నారా దేవాన్ష్ కు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను, సుఖశాంతులను ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

వజ్రకరూరు, మార్చి 21 ప్రభాతవార్త


అరుణ్ తేజ్(12)

మండలంలోని పిసి కొత్తకోట గ్రామానికి చెందిన అరుణ్ తేజ్ (12) అనే బాలుడు ఈతకు వెళ్లి మృతిచెందినఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి అతని ముగ్గురు కొడుకులతో కలిసి ఉదయం పొలానికి వెళ్లారు మధ్యాహ్నసమయంలో పిల్లలుఈత నిమిత్తం బావిలోకిదిగారు. ఈతసరిగా రాకపోవడంతో పూడికలో ఇరుక్కుపోయాడు. పిల్లలుగట్టిగా కేకలువేయడంతో స్థానికులసహాయంతో బయటకు వెలికి తీశారు. చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. తండ్రిరాజేష్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారు. బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

03ATP21_03ATP21.qxd 21-03-2026 PM 10:49 Page 1



## సోదర భావంతో కలిసిమెలసి జీవించాలి

- రంజాన్ పవిత్రతను చాటిచ ముస్లిం సోదరులు
- కిటకిటలాడిన ఈద్గా మైదానం



ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు.

**పామిడి, మార్చి 21 ప్రభాతవార్త**

కుల మత వర్గ ద్వేషాలకు వెళ్ళకుండా ప్రతిఒక్కరూ కలిసిమెలసి జీవించాలని ముస్లిం మతపెద్దలు ఆకాంక్షించారు. రంజాన్ పవిత్ర ఉపవాసాల మాసం ముగింపు రోజైన శనివారం ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్ పవిత్రతను చటిచెప్పారు. ఈద్ చంద్రుడు అనేక ప్రాంతాల్లో దర్శనమివ్వటంతో అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. హిందూ-ముస్లిం బాయ్ బాయ్ అంటూ ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో జీవితాన్ని కొనసాగించాలని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకోవటంతో ఈద్గా మైదానం కిటకిటలాడింది. ముస్లిం సోదరులు ఒకచోటికి చేరి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

సేవాగుణంలోనే ఆమె జ్ఞాపకం..

## ఆశ్రమ పిల్లలకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**రాప్తాడు, మార్చి 21 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన సాకే కృష్ణమూర్తి, కమలమ్మల కుమార్తె బుడగల ఉమాదేవి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏడాది క్రితం స్వర్గస్తురాలైన ఉమాదేవి జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు నార్పల మండల కేంద్రం సమీపంలోని సత్యసాయి ఆశ్రమంలో ఉంటున్న చిన్నారులకు ఒకరోజు అన్న వితరణ (అన్నదానం) కోసం రూ.4,000 నగదును దివంగత ఉమాదేవి భర్త, రాప్తాడు జర్నలిస్ట్ బుడగల శ్రీనివాసులు, కుమారుడు అక్షయ్ సాగర్, కుమార్తె నిత్యశ్రీలు ఆశ్రమ నిర్వాహకులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలకు, అనాథ పిల్లలకు అండగా నిలవడమే ఉమాదేవికి ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆడంబరాలకు పోకుండా ఆమె స్మృతిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తోటి వారికి సాయం చేయడంలో ఉమాదేవి ఎప్పుడూ ముందుండేవారని, ఆమె ఆశయాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాకే రాజశేఖర్, కళావతి, తలారి కుమారి, శివ, హర్ష, లోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి



మృతుడి కుటుంబానికి ఇరవైవేలు రూపాయలను సహాయం అందజేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి.

**గార్లదిన్నె, మార్చి 21, ప్రభాతవార్త**

గార్లదిన్నె మండలం ముంటిమడుగు గ్రామానికి చెందిన ఖాజవలి కుమారుడు నూర్ బాషా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందాడు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వామ్య మయ్యారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట కలిగించాలనే ఉద్దేశంతో రూ.20,000 నగదు సహాయాన్ని అందజేశారు. గ్రామ ప్రజలు ఆయన సేవా భావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారప రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నారాయణ రెడ్డి, బాబయ్య, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

**కూడేరు, మార్చి 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రజల కోసం, ప్రయాణికుల కోసం త్రాగునీటి చలివేంద్రాన్ని శనివారం తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుందారపు శ్రీధర్ చౌదరి, సిఐ రాజు, గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ, మండల కన్వీనర్ చోళసముద్రం మురళి ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ.. పయ్యావుల ఓబులమ్మ, పయ్యావుల వెంకటనారాయణ జ్ఞాపకార్థం మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకు సంబంధించి మాజీ సర్పంచ్ బొమ్మినేని మల్లికార్జున ఆధ్వర్యంలో చలివేంద్ర కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ వేసవిలో ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజలు, ప్రయాణికులు త్రాగునీటిని వృథా చేయకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండల వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన గువ్వల శ్రీకాంత్‌రెడ్డి

**శింగనమల, మార్చి 21 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిని శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వల శ్రీకాంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కు కంటింగెంట్ ఇంచార్జిగా ఎం.విష్ణుప్రియ




ఎంపికైన వృక్షశాస్త్ర అధ్యాపకురాలిని అభినందిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.విష్ణుప్రియ మైసూర్‌లో జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్.ఐ.సి)కి ఆంధ్రప్రదేశ్ కంటింగెంట్ ఇంచార్జిగా ఎంపికయ్యారు. మార్చి 23 నుంచి 29 వ తేదీ వరకు జరిగే ఈ క్యాంప్‌లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్.కె.యు) టీం నకు కంటింగెంట్ ఇంచార్జిగా 10 మంది ఎన్.ఎస్.ఎస్ వాలెంటర్లు (ఐదు మంది అబ్బాయిలు, ఐదు మంది అమ్మాయిలు)తో హాజరవనున్నట్లు తెలిపారు. వీరు వీరి టీం శిబిరంలో మన ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలు, ప్రాంతీయ కళలు, దేశభక్తి నాటికలు, బృంద నృత్యాలు, మన రాష్ట్ర ప్రత్యేకతలను అక్కడ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మశ్రీ మాట్లాడుతూ.. మా కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలుగా తన విధులు నిర్వహిస్తూ, తనకున్న సేవ దుర్పతం తో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా తన సేవలు సమాజానికి మా కళాశాలకు అందజేస్తుందని తెలిపారు. ఈమె క్యాంప్‌కి ఎంపిక కావడం కాకుండా ఈమెతోపాటి బి.కం ద్వితీయ సంవత్సరం చదువుతున్న యం.దీపిక, తృతీయ సంవత్సరపు విద్యార్థి రాహుల్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంబంధ సమన్వయకర్త టి. జితేంద్ర, అకాడెమిక్ కోర్డినేటర్ డాక్టర్ ఎం.విష్ణుప్రకాశ్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగభూషణ్, శ్రీనివాస్, అధ్యాపకులు ఎం.విష్ణుప్రియ గారిని, విద్యార్థులను అభినందించారు.

## యుటిఎఫ్ నిర్మాత, ఉద్యమ పితామహుడు అప్పారి వెంకటస్వామి ఉపాధ్యాయ లోకానికి దార్శనికుడు

- జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప




నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాతల్లో ఒకరైన అప్పారి వెంకటస్వామి వర్ధంతిని యుటిఎఫ్ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా వారికి రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబెర్ రమణయ్య, సీనియర్ నాయకులు పూర్వ ప్రధాన కార్య దర్శి నాగేంద్ర ఉమ్మడిగా పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆశయాల సాధనలో నేటి తరం పయనించాలని కోరుకుంటూ... కొన్ని అంశాలు క్లుప్తంగా...ఒక చారిత్రక అవసరం నేపథ్యంలో మన సంఘం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అన్ని ప్రాంతాలు, అన్ని క్యాడర్లు, మేనేజ్మెంట్‌లు కలిపి, హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ వంటి ఆశయాలు దృష్టిలో ఉంచుకుంటూ, విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన మన సంఘం ఏపియస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష సభ్యత్వం చేరి, రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా యూటీఎఫ్ ఆవిర్భవించిందని అన్నారు. నాగేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరప్ప రమణయ్య నాగేంద్ర గోవిందరాజులు, గంగాధర్, ఓబుళపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చారిత్రాత్మకం

- యువ నాయకులు జస్వంత్ వ్యాస్

**అనంతపురం కల్చరల్, మార్చి 21 ప్రభాతవార్త**

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం చారిత్రాత్మకమని బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు జస్వంత్ వ్యాస్ హర్షం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను, ప్రజలను నిలువునా మోసం చేసిందని, అప్పటి జగన్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతూ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే యువనేత నారాలోకేష్ యువబలం పేరుతో పాదయాత్ర చేశారన్నారు. ఈ క్రమంలోనే ఆయన నిరుద్యోగులకు అండగా ఉంటానని భరోసా కల్పించారని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చాక అమలు చేశారన్నారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేశారన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గరికపాటి మాటలను ఖండించిన జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు విబి భాస్కర్ బాబు

**అనంతపురం కల్చరల్, మార్చి 21 ప్రభాతవార్త**

"అసలు పిల్లలకి భోజనం పెట్టడమేంటండీ..? వాళ్ల భోజనాలు వాళ్లు తెచ్చుకోమనండి..?లేకపోతే మానేయమనండి..? " ఏంటి, పిల్లలకి భోజనం పెట్టి, పుస్తకాలిచ్చి, యూనిఫారం ఇచ్చి..! ఇన్నిస్తే వాడు చదువుతాడా.. చదువితే చదువుకోమను, లేకపోతె వెళ్లిపోమను. కోడుగుడ్డుకోసమొస్తావా నువ్వు..? అంటూ అనడం చూస్తుంటే..ఈ మాటలన్నీ అనడంలో అదాటుతనమో, నోరుజారడమో లేదు. అందులో ఎన్నేళ్లనుండో కడుపులో పెరుకుపోయిన కసి వుందని జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు విబి భాస్కర్ బాబు పేర్కొంటూ..ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ విద్వేషం పేదపిల్లలు, కిందికులాల పిల్లలు చదువుకోవడమ్మీద వుంది. అందరూ చదువుకుంటే ఆధిపత్య కులాలకి ఎవడు సేవ చేస్తాడనే ఆలోచనలో వుంది. చదువుకుంటే దేవుడూ, దెయ్యం అనేవి నమ్మరనే వాస్తవం వుందన్నారు. రాజ్యాధికారంలో, ఉద్యోగాల్లో వాటా అడుగుతారనే భయపెట్టే భవిష్యత్తు కనిపిస్తోందన్నారు. అందుకే ఈ వాగుడు. అతడికి స్పష్టంగా తెలుసు అన్నారు. తరతరాల దోపిడీ తర్వాత కూడా ఒక పూట ఏదోరకమైన తిండితో కడుపునింపుకునే పరిస్థితిమీద, అదీ చదువుకునే పిల్లల కడుపు నింపుకునే కంచంలోకి విషం కక్కడం నీతిబాహ్యం. కనీస శ్రమ లేకుండా అబద్ధాలూ, అవమానాలూ, విద్వేషాలు నిండిన మాటలను విసిరి డబ్బూ, కీర్తి సంపాదించుకునే ఇతగాడికి బుద్ధి రావాలని విబి భాస్కర్ పేర్కొన్నారు.

## ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరుకై చలో విజయవాడ

- దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి

**అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది దివ్యాంగులకు మేలు చేసింది అంటే అది ఒక ఆర్డిటి సంస్థ మాత్రమే ఆర్‌డిటి సంస్థ లేకపోతే ఎంతో మంది దివ్యాంగులు రోడ్డున పడే పరిస్థితి వచ్చేదని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వెంటనే ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలని లేదంతే పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామన్నారు. అందులోభాగంగానే 24న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం ఎంతోమంది చూపులోపం, వికలాంగులు అయితే నేమి మాట వినికిడి లోపం గల వికలాంగులు అయితేనేమి శారీరక లోపం గల వికలాంగులు అయితే నేమి వివిధ బ్యాంకుల్లోను, రైల్వే సంస్థలో ఆర్టీసీలో మరియు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఎంతోమంది ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆర్డిటి చదివించిన చదివే అన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్



మామిడితోటలో రాలిన పిందెలను పరిశీలిస్తున్న గువ్వల శ్రీకాంత్‌రెడ్డి

**బుక్కరాయసముద్రం మార్చి 21 ప్రభాతవార్త**

ఈదుర గాలులు,అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలమట్టం కావడంతో తీవ్ర ఆవేదనలో ఉన్న రైతులను కూటమి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు మండల పరిదిలోని పసులూరు,ఏడావులపర్తి గ్రామాల్లో దెబ్బతిన్న పండ్లతోటలను పరిశీలించారు. పసులూరు గ్రామంలో రైతు పెద్దన్న మామిడి తోట, ఏడావులపర్తిలో మనీశ్వర్‌కు చెందిన అరటితోటలను పరిశీలించారు. పర్యటించారు. ఈ సందర్భంగ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి మాట్లడుతూ మండల వ్యాప్తంగా మొక్కజొన్న, మామిడి,అరటి పంటలు దెబ్బతిన్నాయని ఇప్పటికే అప్పుల భారం మోస్తున్న రైతులు ఈ నష్టంతో మరింత ఇబ్బందుల్లో కి వెళ్లారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టన్ని అదికారులతో అంచవేయించి బాధిత రైతులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్‌చేశారు.రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి,పంటభీమా ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో రైతన్నలకు ఎలాంటి కష్టం వచ్చినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంటనే స్పందిచి నష్టపోయిన రైతులను ఆదుకున్న విషయాలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైస్సార్సీపీ నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు

**బుక్కరాయసముద్రం మార్చి 21 ప్రభాతవార్త**

యావత్ ప్రపంచ ముస్లింలకు పరమ పవిత్ర రంజాన్ మాసపు ఉపదీక్షల అనంతరం జరుపుకొనే ఈదుల్ ఫిత్ర్(రంజాన్) పండుగను శనివారం మండల పరిదిలో భక్తిశ్రద్దలతో ముస్లింలు నిర్వహించారు. మండలంలోని చెన్నంపల్లి, కొర్రపాడు,వెంకటాపురం,పొడరాళ్ళ,కొట్టాలపల్లి,జనచైతన్యనగర్,రాఘవేంద్రకాలని ,తదితిర గ్రామాల తోపాటు మండల కేంద్రంలో జామియా ఈద్గా మైదానం మస్జిద్ ఏ ఫాతిమా మస్జిదే బందానవాజ్ వద్ద పెద్ద ఎత్తున ఈద్ నమాజును సామూహికంగా ముస్లిం సోదరులు నిర్వహించారు.మత పెద్దలు హజరత్ సయ్యద్ అహ్మద్‌పీర్ ఖాద్రి సాహెబ్,ప్రభుత్వ ఖాజీ హాఫీజ్ జాహిద్ హుస్సేన్ షా ఖాద్రి సాహెబ్ పండుగ విశిష్టతను తెలియజేస్తూ ముస్లింలు ఉపవాస కాలంలో ఎన్ని జాగ్రతలు తీసుకున్నా కొన్ని సార్లు తెలిసి తెలియకుండా తప్పులు పొరపాట్లు జరుగుతూఉంటాయి.వాటి పరిహారం కోసం చేసే దానమే ఫితర్ అందుకే ఈ పండుగను ఈద్ ఉల్ ఫితర్ అంటారని పేర్కొన్నారు.ఆర్థిక స్తోమత కలిగిన వారు షరియత్ ప్రకారం దానం చేయడానికి జకాత్ అంటారని ఇది చెల్లించడంద్వార పేదలు కూడ కొత్త బట్టలు ధరించి మంచి ఆహార పదార్థాలను స్వీకరిస్తారు.సమస్త మానవాళికి శాంతిచేకూరాలని హజరత్ సయ్యద్ అహ్మద్ పీర్ ఖాద్రిసాహెబ్ మౌలానా జాఫర్,ఇలియాజ్ అల్లాహ్‌ని వేడుకున్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోహాఫీజ్‌ఆరిఫ్,నబిరసూల్,రషీద్, సుల్తాన్, సులేమాన్, చాంద్‌బాష, షాషావలి,సుబహాన్,డిజిటల్ షబ్బీర్, హుసేన్ భాషా, మస్తాన్,నూర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేళ ... పటిష్ట భద్రత

**అనంతపురం క్రైమ్ మార్చి 21 ప్రభాతవార్త:**



ప్రార్థన మందిరాల వద్ద పహారాకాస్తున్న పోలీసులు

పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలు, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. సైబర్ విభాగం పోలీసులు ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తున్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేశారు.

## అనంతలో వెహికల్ చెకింగ్



వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**అనంతపురం క్రైమ్ మార్చి 21 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారులు, పట్టణ ప్రాంతాలు, జాతీయ, రాష్ట్ర రహదారులపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను సమగ్రంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడంపై కొరడా ఝులుపిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం వంటి రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ రవాణా, నిషేధిత వస్తువుల తరలింపు వంటి అంశాలపై నిఘా పెంచారు. ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.

## బేడ బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ మంజూరుకు చొరవ చూపండి

ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు భారత్ బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో వినతి

**అనంతపురం రూరల్, మార్చి 21 ప్రభాతవార్త**



ఎంపీ అంబికాకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా బేడ బుడగ జంగాల కులస్తులకు కుల సర్టిఫికెట్ లేకపోవడంతో విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాలు అందక నష్ట పోతున్నారని, కేంద్రంతో చర్చించి కుల సరఫికెట్ మంజూరుకు చొరవ చూపాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు భారత్ బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రంట్ నాయకులు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ మంజూరు ఫైలు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఢిల్లీలోని రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆఫీసుకు వెళ్లిందని ఈ ఫైలు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు చొరవ చూపి కుల సర్టిఫికెట్ మంజూరు చేయించి అన్ని కులాలతో సమానంగా... బేడ బుడగ సంఘాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల మంజూరులో న్యాయం చేసి ఆర్థికంగా బలోపేతానికి కృషి చేయాలని ఎంపీని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కే ఓబులేసు, ప్రధాన కార్యదర్శి పవన్ ,అధికార ప్రతినిధి మధు, నాయకులు రామాంజనేయులు, వడ్డే కొండయ్య, వడ్డెర మధు ,నారాయణ స్వామి, రాముడు, బేడ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు శిరీషాల అంజి, సిరిశాల మల్లికా, బలగోల్ల మారన్న ,సిరిగిరి సురేష్, మోతి సురేషు, మోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాల కోసం మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు

- నా పేరు చెప్పినా, పార్టీ పేరు వాడినా చర్యలు తప్పవని హెచ్చరిక
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తాము ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం రూరల్,మార్చి 21 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గంలో ఇంటి పట్టాల పేరుతో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా ఉప్పరపల్లి, కురుగుంట, సోములదొడ్డి, కక్కలపల్లి ప్రాంతాల్లో వంకల భూముల్లో గుడిసెలు వేయడం, కొన్ని వివాదస్పద స్థలాల్లో ఇంటి పట్టాలు ఇస్తామంటూ డబ్బులు వసూళ్ల చేస్తున్నారన్న వార్తల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. వంకలు, ఇతర ప్రభుత్వ, వివాదాస్పద భూముల్లో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో వంకలు ఇతర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసుకున్న వారి పరిస్థితి ఏంటన్నది భారీ వర్షాలు వచ్చిన సమయంలో చూశామన్నారు. ఇప్పటికే నిర్మించుకున్న వాటిని కూడా తొలగించేవిధంగాఅధికారులు చర్యలుతీసుకుంటున్నారన్నారు. అలాగే వంకల భూములు ఎక్కడ ఏంటి అన్నది రెవెన్యూ అధికారులు స్పష్టంగా హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. వీటిని ప్రజలు జాగ్రత్తగా గమనించాలన్నారు. గతంలో కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం, డబ్బు కోసం చేసిన నిర్వాకం వలనేఇదంతాజరుగుతోందన్నారు. ఇప్పుడు కూడా కొందరు వ్యక్తులు అలాంటివి చేస్తున్నారన్నారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుంటూ ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని కొందరు పార్టీల పేర్లు, కుల సంఘాల పేర్లతో చాలామణి అవుతున్నారన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇలాంటివి ఎవరికి ఎదురైనా తమదృష్టికి తీసుకు రావాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని ప్రతి ఒక్కరికి ఇంటిపట్టాలు అందజేస్తామని ఎవరూ ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా రంజాన్ వేడుకలు



ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లీం సోదరులు

**అనంతపురం రూరల్, మార్చి 21 ప్రభాతవార్త**

భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకున్న ముస్లిం సోదరులు అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఉపవాస దీక్షల అనంతరం నెలరోజుల నెలవంక కనిపించిన మరుసటి రోజైన శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంత రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు మసీద్లో నమాజ్ చేసుకుని ఈద్గా మైదానంకు ర్యాలీగా చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ సందర్భంగా కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈద్‌గా వెళ్లి ప్రార్థనలు నిర్వహించి, అనంతరం పలువురు పేద ప్రజలకు ధన దానం చేశారు. ఈ సందర్భంగా మోలానా ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ చదివి బోధనలను వినిపించారు. ముస్లిం సోదరులకు హిందువులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈద్గా ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు,ఈదురు గాలులకు పంట నష్టం



ఈదురు గాలులకు నేలకూలిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**గార్లదిన్నె, మార్చి 20,ప్రభాతవార్త**

గార్లదిన్నె మండలంలోని కల్లూరు అగ్రహారం, ఇల్లూరు గ్రామాలలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలు, ఈదురు గాలుల కారణంగా వరి, మొక్కజొన్న, అరటి తదితర పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట నుంచి వచ్చిన డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ నారాయణస్వామి మరియు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మొక్కజొన్న పంటలో నేలవాలిన మొక్కలను నిటారుగా నిలబెట్టి ఊతం ఇవ్వాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 38 మంది రైతులకు చెందిన సుమారు 8 హెక్టార్ల వరి, 33 హెక్టార్ల మొక్కజొన్న పంటలు నష్టపోయినట్లు ప్రాథమిక నివేదిక పంపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో హరి, విఏఏ శ్రీజ, విహెచ్ఏ సంయుక్తతో పాటు రైతులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట**



ముస్లిం మత పెద్దలతో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**దాతృత్వం, దార్మిక చింతనల కలయిక రంజాన్ : ఎమ్మెల్యే కందికుంట**

క్రమశిక్షణ, దాతృత్వం, దార్మిక చింతనల కలయికే రంజాన్ కలయిక అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ఈదుల్ ఫితర్ ముగిసిన శుభ వేళ శనివారం పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ ఆలింగనం చేసుకుని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అల్లాదీవెనలు సమస్థ మానవులకు సకల సౌభాలు కలగాలన్నారు. పవిత్ర ఖురాన్ బోధనలు, యుగయుగాలుగా మానవులుగా ప్రభావితం చేస్తున్నాయని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెందిన ప్రేమ మూర్తిగా మారుతారనానరు. రంజాన్ మాసమంతా ఆద్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడిందన్నారు. క్రమశిక్షణ అనుసరిస్తూ శాంతి సౌభ్రాతృత్వాన్ని లోకానికి చాటడంతో రంజాన్ పండుగ పెద్ద ఎత్తున నిలుస్తుందన్నారు. ఐక్యమత్యంతో నిలవడం, క్రమశిక్షణ కలిగి ఉండటం, పేదలకు తోడ్పాటు ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావుద్దీన్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కదిరి, మార్చి 21 ప్రభాతవార్త**

30 రోజులపాటు నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో ఆచరించిన ఉప వాస దీక్షలు శుక్రవారం సాయంత్రం నెల వంక దర్శనంతో ముగిశాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం కదిరి పట్టణం లోని ఈద్గాలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు మౌళీలు విశ్వశాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలుచేశారు. అలాగే రాష్ట్రం, జిల్లాలో సుఖ శాంతులు నెలకొనాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు భాగా పండాలని, తాగునీటి సమస్య తీరాలని దైవసన్నిధిలో ర్పఆర్థనలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఈద్గా మైదానంలో ఖాజీసాబ్ పవిత్ర రంజాన్ సందేశాన్ని వివరించారు. ముఖ్యంగా దైవజ్ఞసారం ప్రవక్త మహ్మద్ దివ్యసందేశాలు, పవిత్ర ఖురాన్ సందేశాలు ఆచరనలో పాటిస్తూ, దైవ బీతితో సన్మార్గం వైపు తమ జీవితాలను పునీతం చేసుకోవాలని ప్రబోదించారు. సేవా నిరతి మానవత్వం అని నైతిక విలువలతో కూడిన సేవా తత్పరతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పవిత్ర రంజాన్ మాసం ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు. వేలాది మంది ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నామాజు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ప్రేమ పూర్వకంగా ఆలింగనం చేసుకుని ఈద్ ముభారక్ అంటూ పండుగ శుభాకాక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.



ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

# తాడిపత్రిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- జె.సి నివాసం వద్ద ముస్లింలతో సందడి వాతావరణం**

**- జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఈద్ ముబారక్ తెలిపిన ముస్లింలు**



ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 21 ప్రభాతవార్త**

తాడిపత్రిలో రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు రంజాన్ సందేశాన్ని వివరించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వక్ఫ్‌బోర్డు సభ్యులు పాత ఈద్గా, కొత్త ఈద్గాల్లో ముస్లింలు నమాజ్ చేసుకునేందుకు వక్ఫ్‌బోర్డు కమిటీ అధ్యక్షులు మహమ్మద్‌అయుబ్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఆయా ఈద్గాలను శుభ్రంగా ఉంచి కార్పెట్లను పరిచి ముస్లింలు రంజాన్ నమాజ్ చేసుకునేందుకు అనువైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో ముస్లింలందరూ ఈద్గాలలో నమాజ్ చేశారు. అనంతరం పెద్దఎత్తున ముస్లింలు జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసం వద్దకు చేరుకుని ఆయనకు ఈద్ ముబారక్ తెలిపారు. నమాజు అనంతరం సిద్దిబాషా దర్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జె.సిప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినవారిలోవక్ఫ్‌బోర్డ్ అధ్యక్షులు మహమ్మద్‌అయుబ్,కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు గయాజ్‌బాషా (మున్నా), నియాజ్‌బాష, ముస్కిన్, షబ్బీర్‌బాష (గోరా), మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్లు అబ్దుల్ రహీం, షేక్షావలితో పాటు పెద్దఎత్తున ముస్లింలు ఉన్నారు.



జె.సి ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలన్నీ డిజిటలైజ్ అయ్యాయి..!

**-ఆసుపత్రుల్లో ఎవరి విధులు వారు నిర్వహిస్తేనే రోగులకు మెరుగైన వైద్యం**

**-ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్‌నాథ్**

**-ఉరవకొండ ప్రభుత్వాసుపత్రి తనిఖీ, రోగులతో మాట్లాడి వైద్యసేవలపై ఆరా**



ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతున్న ఏపీవీవీపీ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్‌నాథ్

**ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో వైద్య సేవలన్నీ డిజిటలైజేషన్ అయ్యాయని ఇందుకు అవసరమైన కంప్యూటర్లు, ఇతరత్రా సమాగ్రిను ఇదివరకే సమకూర్చడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్‌నాథ్ తెలిపారు. జిల్లాలోని కొత్తచెరువు, ధర్మవరం, కళ్యాణదుర్గం, రాయదుర్గం, కణేకల్లు ఆసుపత్రులను తనిఖీ చేసిన అనంతరం శనివారం రాత్రి ఆయన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉరవకొండ ఆసుపత్రికి చేరుకున్న ఆయన అత్యవసర వైద్యం గది, కట్లు కట్టు గదిలోకి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులు, క్షతగాత్రులను పరామర్శించి వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్‌నాథ్ విలేఖరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఓపి టికెట్ రాసి (మ్యానువల్‌గా) ఇవ్వడానికి వీలులేదని రోగి ఆధార్ సంఖ్యను ఎంట్రీచేసి కంప్యూటర్ ద్వారా ఓపి టికెట్ జనరేట్‌చేసి ఇవా ్వలన్నారు. ఆ ఓపి టికెట్‌కు పొందిన రోగికి ఏ డాక్టర్ వైద్యం అందించారు, రోగి అనారోగ్యం, చేసిన వైద్యం తదితరాలన్నీ డిజిటలైజ్ చేయాలన్నారు. రోగి తన మొబైల్ ఫోన్‌లో ఆభ (ఆయుష్మాన్ భారత్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే అతను ఏప ఆరోగ్య సమస్యలకు ఎప్పుడెప్పుడు ఎలాంటి వైద్యం పొందారన్నది రెఫరెన్స్ మొత్తం తెలుసుకునే వీలుండటమే కాకుండా ఎక్కడైనా ఇతర వైద్యులు వైద్యం అందించడానికి సులువుగా ఉంటుందన్నారు. అంతే కాకుండా ప్రతి ఓపి టికెట్టుపై 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ వ్యవస్థ బలంగా ఉంటే రోగులకు సరైన సమయంలో మెరుగైన వైద్యం అందుతుందని సెక్యూరిటీ సిబ్బందిని పెంచామన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గం కావడంతో ఉరవకొండ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి ఉందని ఇక్కడ రోగులకు మరింత మెరుగైన వైద్యం కోసం ఎలాంటి అవసరాలు ఉన్నాయో తెలుసుకొని వాటని సమకూర్చడం జరుగుతుందన్నారు. ఉరవకొండ ఆసుప త్రిను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసి మోడల్‌గా తీర్చిదిద్దడానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. పేదవారికి మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని అవి సద్వినియోగం అయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉందన్నారు. తనిఖీ అనంతరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటస్వామిచౌదరితో సమావేశమై పలు అంశాలు చర్చించి తగిన సూచనలు చేశారు.



ఆసుపత్రి వైద్యాధికారి వెంకటస్వామి చౌదరితో మాట్లాడుతున్న జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్‌నాథ్

# మాజీ ఎమ్మెల్యే పార్థివ దేహానికి పలువురు ప్రజాప్రతినిధులు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

**అనంతపురం, మార్చి 21 ప్రభాతవార్త బ్యూరో**

కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం ఎర్రంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు హనుమంతరాయ చౌదరి శనివారం తెల్లవారు జామున అనంతపురము నగరంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఎర్రంపల్లి గ్రామం, కళ్యాణ్ దుర్గంలో వారి నివాసంలో శ్రీ హనుమంతు చౌదరి పార్థవదేహానికి పూలమాల సమర్పించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మినారాయణ, అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్, సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ, జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు తదితరులు.... ఎంపీ మాట్లాడుతూ.. ఎంతో సీనియర్ నాయకులు, మంచి వ్యక్తి, జిల్లాలో పార్టీ కోసం ఎంతో కృషి చేశారని, పార్టీ వారి సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రస్థాయి స్థానాల్లోనూ మొదలైన అనేక పదవులను కలిపించి ఉన్నతంగా గౌరవించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిడిపి పార్టీకి ఒక సీనియర్ నాయకులు కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలియజేశారు. హనుమంతరాయి చౌదరి కుటుంబానికి తన ప్రాగాడ సంతాపాన్ని ఎంపీ తెలియజేశారు.

# మంచి ఆప్త మిత్రుడిని కోల్పోయాం

**మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు**



మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి దంపతులు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మార్చి 21 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతితో మంచి ఆప్త మిత్రుడిని కోల్పోయామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ చాణక్యుడు, ప్రజా పరిపాలనలో దక్షుడిగా పేరు తెచ్చుకున్న నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామంలో ప్రజల దర్శనార్థం ఏర్పాటు చేసిన ఉన్నం హనుమంతరాయ చౌదరి పార్థివదేహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి టీడీపీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉన్నం కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, కుమారులు మారుతి, ఉదయ్ తదితరులను పరామర్శించి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో క్లిష్ట పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఉన్నం హనుమంత రాయ చౌదరి ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు సమర్థ నాయకత్వం వహించి కార్యకర్తలకు అండగా నిలిచారని కొనియాడారు. గ్రామ వార్డు సభ్యుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం సర్పంచ్, మండల కన్వీనర్, ఎంపీపీ, సింగిల్ విండో అధ్యక్షుడు, అనంతరం కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా అంచెలంచెలుగా ఎదిగిన ఆదర్శ నాయకుడని పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా, ప్రజలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడిగా ఆయన చిరస్మరణీ యుడిగా నిలిచిపోతారని తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే అమిలినేని

**ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**కళ్యాణదుర్గం, మార్చి 21 ప్రభాతవార్త**



ఈగ్గాలో ముస్లింలతో కలిసి రంజాన్ ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దృశ్యాలు

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం, మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఇప్పటివరకు మూడు రంజాన్ పండుగలను ప్రజల మధ్య జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టోందన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని మారెంపల్లి కాలనీలో నిర్మాణంలో నిలిచిపోయిన మదర్సా భవనం పనులను పూర్తి చేయాలని ముస్లిం సోదరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును ఘనంగా సన్మానించారు.



# పెద్దాయనతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉండేది

**- హనుమంతరాయ చౌదరి మరణం చాలా బాధించిందన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రాప్తాడు, మార్చి 21 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీలో పెద్దాయనగా పిలుచుకునేఉన్నం హనుమంత రాయ చౌదరితో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉండేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత అన్నారు. ఉన్నం మరణవార్త తెలుసుకుని ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెద్దాయన స్వగ్రామం కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లికి వెళ్లారు. అక్కడ భౌతిక ఖాయాన్న సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దాయన మృతితో మీరే కాకుండా మేము కూడా ఒక పెద్ద దిక్కును కోల్పోయినట్టు ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. గతంలో పరిటాల రవితో అత్యంత సన్నిహితంగా ఉండే నేతల్లో హనుమంతరాయ చౌదరి కూడా ఒకరన్నారు. పరిటాల రవి మరణం తర్వాత రాజకీయాల్లోకి వచ్చాక హనుమంతరాయచౌదరి ఒక తండ్రిలా ఎంతో ప్రోత్సహించారన్నారు. కష్టకాలంలో నాకు తోడున్న నాయకుల్లో ఆయన కూడా ఒకరన్నారు. అలాంటి వ్యక్తి మరణం పార్టీకే కాకుండా తమ కుటుంబానికి కూడా తీరని లోటని ఎమ్మెల్యే సునీత అన్నారు.



నివాళులు అర్పిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం



భక్తుల కోలాహాల మధ్య కదులుతున్న ఆంజనేయస్వామి తేరు



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

**డి.హిరేహళ్ మార్చి 21 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన మురడి ఆంజనేయస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం డి.హిరేహళ్ మండలం మురడి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ఈవో నరసింహారెడ్డి, ఎంపీటీసీ గంగాధర, భక్తమండలి కమిటీ సభ్యులు, భక్తులు స్వామివారి రథోత్సవంను ఘనంగా నిర్వహించి స్వామి వారి తేరును పురువీదల్లో ఊరేగిస్తూ గ్రామ సమీపంలోని పాదుకట్టుకు తీసుకెళ్లారు. వేకువ జామునే ప్రధాన అర్చకులు రామాంజనేయులు మరో అర్చకులు పవన్ కుమార్ తో కలసి మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహం ను జలాభిషేకంతో శుద్ధిచేసి శుభ్రపరచి ఉత్సవాలకు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా ఉదయం స్వామివారికి ఫల పంచామృతాభిషేకం, మధు అభిషేకం, వెండికవచ, స్వర్ణాభరణ. ఆకుపూజ, విశేష పుష్పాలంకరణ, ఉత్సవ మూర్తికి స్నపన తిరుమంజనం, సుందరకాండ పారాయణం, పవమాన మన్యుసూక్త, రామతారక హోమములు, పూర్ణాహుతి, మహానివేదన, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగా భవాని పూజ, వీరగార్ల పూజ, రథమునకు ప్రోక్షణ, రథాంగ హోమము, బలిహరణ లాంటి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోలాహలం మధ్య స్వామి వారి తేరును పురవీధుల్లో ఊరేగించారు. రథోత్సవం అనంతరం రాత్రి కాశీ విశ్వనాథ భజన మండలి, మురడి హనుమంతు బృందం వారిచే ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవాలకు జిల్లాలోని పలు ప్రాంతాల భక్తులతో పాటు సరిహద్దునున్న కర్ణాటక రాష్ట్రం కు చెందిన పలు ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు. స్వామివారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా యువ నేత చక్రవర్తి జన్మదిన వేడుకలు

**101 టెంకాయలు కొట్టిన చక్రి మిత్రబృందం**





టెంకాయలు కొడుతున్న దృశ్యం , కేక్ కట్ చేస్తున్న చక్రి తల్లిదండ్రులు

**హిందూపురం మార్చి 21 ప్రభాతవార్త**

జనసేన పార్టీ హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి(చక్రి) జన్మదిన వేడుకలు వైభవంగా జరిగా యి. పట్టణంలోని సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం చక్రి మిత్ర బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి 101 టెంకాయలు కొట్టా రు. ఆ తర్వాత పరిగి రోడ్డులో ఏర్పాటుచేసిన భారీ కటౌట్ ఎదుట కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా చక్రవర్తి తల్లిదండ్రులు ఈశ్వరమ్మ, చిన్న ఆంజనేయులు హాజరై బర్త్‌డే కేక్‌కట్‌చేశారు. సందర్భంగా మిత్రులు వరమ్మూర్తి, మారుతి మొదలగు వారు మాట్లాడుతూ యువ నేత చక్రవర్తి చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో సినిమాల విడుదల వేడుకలను హిందూపురంలో ఘనంగా నిర్వహించి రికార్డు సృష్టించారన్నారు. కార్యక్రమంలో అంజి, నవీన్, నట్రాజ్, రాఘవేంద్ర, అక్షిత, మారుతీ, నాసిర్, పురుషోత్తం, నవీన్ మొదలవారు పాల్గొన్నారు.

# కోర్టు ధిక్కారమైనా..ఊడ్చేస్తాం..!

**మొదటిపేజీ తరువాయి...** గుడ్డిగా వీరిని అనుసరించి కేసుల్లో ఇరుక్కుంటున్నామనే ధ్యాసకూడా లేకుండా అనుసరిస్తుండటం గమనార్హం.

**- దౌర్జన్యానికే అధికారులు వంతపాడుతున్నారు-సీవీ క్రిష్ణమోహన్, బాధిత బ్రాహ్మణుడు, క్రిష్టిపాడు.**

రాయలచెరువులో మాకు వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తిపై దౌర్జన్యపరుల చర్యలతో మా కుటుంబం తీవ్ర కలత చెందుతున్నాం. ఆ ఆస్తి మాది అనడానికి మా వద్ద ఉన్న ఆధారాలన్నీ మా భాగపరిష్కారంలో భాగంగా కోర్టుకు సమర్పించి కోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తున్నాం. ఇంతో ఏ చిన్న ఆధారం కూడా లేని..ఏ సంబంధం లేని వేలూరు రంగయ్య, పరిమి చరణ్, మదమంచి శివ, మదమంచి రాఘవ తదితర దౌర్జన్యపరులు మా సత్రాన్ని కూల్చేసి, చదును చేసి తమ పెత్తనం చెలాయిస్తున్నారు. వారిది అన్యాయమని, వారి దుశ్చర్యలను అడ్డుకొని మాకు న్యాయం చేయమని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అందరు అధికారులను వేడుకున్నా ఏ న్యాయం జరగలేదు. ప్రస్తుతానికి అక్రమార్కులదే పైచేయి అయ్యింది. కోర్టులను కూడా లెక్కచేయని ఇలాంటి దౌర్జన్యపరులకు అధికారులే కొమ్ము కాస్తుంటే మా లాంటి బాధితులకు దిక్కెవరు.



సీవీ క్రిష్ణమోహన్, బాధిత బ్రాహ్మణుడు, రాయలచెరువు

**- పేట్రేగిపోతున్న అక్రమాలు-పద్మజ, బాధితురాలు, రాయలచెరువు.**

రాయలచెరువులో నా భర్త పేరు మీద ఉన్న 2.84 ఎకరాల స్థలంలో సాగు చేసుకుంటున్న స్థలం కోర్టు వివాదంలో ఉంది. కోర్టు నిర్ణయం రాకమునుపే మా గ్రామంలోని రౌడీషీటర్లు మాజీ ఎంపీపీ రంగయ్య, పరిమి చరణ్, మదమంచి శివప్రసాద్ నాయుడులతో పాటు మదమంచి రాఘవ మరి కొందరు వారి అనుచరులు మా పంటలను ధ్వంసం చేసి ఊడ్చేశారు.అదే స్థలంలో తహసీల్దార్ పేరు చెప్పి ఎక్కడెక్కడి నుంచో వ్యర్థాలు, శిథిలాలను తెచ్చి పడేశారు. కోర్టు వివాదంలో ఉన్న ఈ స్థలాన్ని ప్రతిరోజు ఉన్నది ఉన్నట్లు ఉండేలా గమనించమని గ్రామసౌకరును ఏర్పాటు చేసిన అదే తహసీల్దారు అదే స్థలంలో ఆ దౌర్జన్యపరులు వ్యర్థాలను వదులుతుంటే ఎలా చూస్తూ ఉన్నారు. కోర్టులంటే ఇలాంటి దౌర్జన్యపరులకే కాదు వ్యవస్థలో భాగమైన తహసీల్దార్‌కే లేకపోవడం బాధాకరం.



పద్మజ, బాధితురాలు, రాయలచెరువు.